# లింగాల శివాలయంలో ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

**వత్సవాయి మార్చి 24 ప్రభాతవార్త:** లింగాల గ్రామంలో మునియేటి ఒడ్డున వేంచేసి యున్న శ్రీ గంగాపార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో గల శ్రీ సీతా లక్షణ హనుమత్ సమేత శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయములో ఏప్రిల్ 6 శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్వామివారి కళ్యాణానికి తలంబ్రాలకు గాను ఒడ్లు ఒటిచే కార్యక్రమమును ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము తో పాటు హనుమాన్ చాలీసా పారాయణము కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పవిత్ర మునేటి ఒడ్డున ఉన్న నెలకొన్న శివాలయంలో కోదండ రామస్వామి ఆలయం కూడా ఉండటంతో ఈ ప్రాంతంలో ఈ ఆలయం శివ కేశవుల నిలయంగా మారింది. శివ కేశవులు ఇరువురు ఒకే ప్రాంగణంలో ఉండటంతో ఈ ప్రాంతంలోని భక్తులు ఆయా పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకుని విశేషంగాపూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో



భాగంగానే గత నెలలో నిర్వహించిన శివరాత్రి కార్యక్రమాలు మీ ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత ఘనంగా జరిగాయి. ఏప్రిల్ ఆరవ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగానే తలంబ్రాల బియ్యం కార్యక్రమం, హనుమత్ పారాయణం నిర్వహించారు. ఈ తలంబ్రాల బియ్యం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడుకొండలు న్యాయవాదిగా,ప్రభుత్వ నోటరీగా విస్తృత సేవలు

### -సీనియర్ న్యాయవాది వివి గురునాథం

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్త:** బెజవాడ బార్ ఇసి మెంబరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది పడవల ఏడుకొండలు న్యాయవాదిగా, ప్రభుత్వ నోటరీగా అనేక విధాలుగా సేవలందిస్తున్నారని సీనియర్ న్యాయవాది,బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు వివి గురునాథం పేర్కొన్నారు. సోమవారం దుర్గాపురంలో దుర్గాపురం వాకర్స్ క్లబ్ అసోసియేషన్,న్యాయవాదుల సంయుక్త అధ్వర్యంలో బెజవాడ బార్ ఇసి మెంబరుగా



ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది పడవల ఏడ ుకొండలును ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా బార్ మాజీ అధ్యక్షులు వివి గురునాథం మాట్లాడుతూ బెజవాడ బార్ అసోసియేషన్‌లో క్రియాశీలక పాత్రను పోషిస్తున్న కొంత మందిలో ఏడుకొండలు ఒకరని,రాజకీయాలలో కూడ సుదీర్ఘంగా సేవలందిస్తున్నారన్నారు. దుర్గాపురం వాకర్స్ క్లబ్ అసోసియేషణ్ అధ్యక్షులు షేక్ బాబు మాట్లాడుతూ బెజవాడ బార్ ఇసి మెంబరుగా ఏకగ్రీవంగా న్యాయవాది ఏడుకొండలు ఎన్నికవ్వడం దుర్గాపురం వాకర్స్ క్లబ్ అసోసియేషణ్‌కు శుభపరిణామనని,భవిష్యత్తులో వారి సుదీర్ఘ సేవలు నగర ప్రజలకు వాకర్స్‌కు అందించాలన్నారు. కార్యక్రమంలో దుర్గాపురం వాకర్స్ క్లబ్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొప్పన గాంధీ,వేములశ్రీనివాస్,చుంచు శ్రీథరరావు,పగిడిపల్లి రాము తదితర న్యాయవాదులు,సభ్యులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలో ఏప్రిల్1న సిఎం పర్యటన ఖరారు

**బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త:** పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చినగంజాం మండలం చిన్న గొల్లపాలెం



గ్రామానికి ఏప్రిల్ ఒకటో తేదీన పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందిం చాలన్నారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలోని చిన్నగంజాం మండలం పెద గంజాం రెవిన్యూ గ్రామం చిన్న గొల్లపాలెం గ్రామాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తాం న్నారు. తొలుత వృద్ధులు, ఒంటరి మహిళ, దివ్యాంగులైన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి పింఛన్ పంపిణీ చేస్తారు. 45 నిమిషాల పాటు పింఛన్ లబ్ధిదారులతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గడుపుతారన్నారు. తదుపరి ఏర్పాటు చేసే ప్రజావేదిక ద్వారా ప్రజల నుద్దేశించి సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు. సభ పూర్తి కాగానే ఒక గంట పాటు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశం అవుతారన్నా రు. తదుపరి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారన్నారు. మొత్తంగారాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన చినగంజాం మండ లంలో నాలుగు గంటలపాటు ఉంటుం దని వివరించారు. ఈ నేపథ్యంలో కార్యక్ర మం జయప్రదం అయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే చిన్న గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్ డి ఓ, డి ఆర్ డి ఏ పిడి, డ్వామా పిడి మరికొంత మంది అధికారులు పరిశీలించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ పి.గ్లోరియా, పాల్గొన్నారు.

## నరసరావుపేట కోర్టుకు బోరుగడ్డ అనీల్

**నరసరావుపేట క్రైం, మార్చి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ కేసులను ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనీల్‌ను పోలీసులు సోమవారం నరసరావుపేట కోర్టుకు తీసుకువచ్చారు. వివిధ కేసులకు సంబంధించి రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా బోరుగడ్డ అనీల్ ఉన్నారు. ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు



నమోదైంది. దీంతో పిటి వారెంట్‌పై ఫిరంగిపురం పోలీ సులు నరసరావుపేట కోర్టుకు ఆయనను తీసుకువచ్చారు. న్యాయమూర్తి ఏప్రిల్ 4 వరకు అనీల్‌కు రిమాండ్ విధించారు. కాగా మీడియాకు పోలీసులు ఫోటోలు తీసుకునేందుకు, మాట్లాడేందుకు అనుమతినివ్వలేదు.

## 10పరీక్షలకు 27362మంది విద్యార్థులు హాజరు

**గుంటూరు విద్య,మార్చి 24,ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన 10వ తరగతి పరీక్షలు 150కేంద్రాల్లో, ఏపిఓఎస్ఎస్ పరీక్షలు 21 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27527విద్యార్థులకు గాను 27362మంది హజరైనట్లు, 162మంది గైర్హాజరైనట్లు 404మంది ప్రవేటు అభ్యర్థులకు గాను 312మంది హాజరైనట్లు, ఏపిఓఎస్ఎస్ పరీక్షకు 1024మందికి గాను 815మంది హాజరైనట్లు,జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక 5పరీక్షా కేంద్రాలను,అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్న మెంట్ ఎగ్జామ్స్ 2పరీక్షా కేంద్రాలను,ఫ్లైయింగ్‌స్క్వాడ్ 65పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఈవో సివి రేణుక తెలిపారు.

## ఉత్సాహంగా యమహా ది కాల్ ఆఫ్ ది బ్లూ

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** తమ ప్రతిష్టాత్మక బ్రాండ్ కాంపెయిన్ ది కాల ఆఫ్ ది బ్లూను ఆదివారం హాయ్‌లాండ్ అమ్యూజ్‌మెంట్ పార్క్‌లో నిర్వహించినట్లు యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిథులు తెలిపారు. 700 పైగా రైడర్లు యమహా ద్విచక్ర వాహనాల అద్భుత ప్రపంచాన్ని ఆస్వాదించేందుకు హాజరై ఉత్సాహం నింపారు. యమహా అత్యద్భుత పనితనాన్ని చూపేలా జింఖానా రైడ్, ఉడెన్ ప్లాంక్ చాలెంజ్, స్లోబ్యాలెన్సింగ్ వంటి రైడింగ్ పరీక్షల్లో నైపుణ్యాలను వారు ప్రదర్శించారు.

## టి20 లీగ్ వీక్షణకు జియోహాట్‌స్టార్ బండిల్ ఫ్రీ సబ్స్క్రిప్షన్

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** టి 20 లీగ్‌లో తలపడే జట్ల మ్యాచ్‌ల స్ట్రీమింగ్‌ను నిరాటంకంగా వీక్షించడానికి అవసరమైన వేగం, తగినంత డేటా అందించేలా జియోహాట్‌స్టార్ బండిల్డ్ ఫ్రీ సబ్స్క్రిప్షన్‌ను అందిస్తున్నట్లు జియో ప్రతినిథులు తెలిపారు. రు.101. రు.399, రు.239ల్లో కావాల్సిన దాన్ని ఎంచుకుని క్రికెట్‌ను వీక్షించాలన్నారు.

# విజయవాడ వార్త



## కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### -ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ మార్చి 24 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం పరిధిలో గలబాబు జగజీవన్ రామ్ హాల్‌లో సోమవారం నందిగామ మునిసిపల్ బడ్జెట్ సమావేశ నిర్వహించారు. ఈ సమావేశమునకు మునిసిల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమీషనర్



రమణబాబు, కూటమి కౌన్సిలర్లతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సభ కార్యక్రమం నందు తొలుత నందిగామ మున్సిపల్ ఆదాయ ఖర్చులను చూపిస్తూ మున్సిపల్ కమిషనర్ రమణబాబు చదివి సభ పూర్వకంగా వినిపించారు. 2025-26 సంవత్సరానికి మున్సిపల్ ఆదాయం 12 కోట్ల 84 లక్షలుగా చూపించారు. సాధారణ ఖర్చులు 12 కోట్ల ఐదులక్షలుగా పేర్కొనగా మిగులు మొత్తం 79 లక్షల రూపాయలుగా చూపిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు 2024-25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్లో పెట్టగా సభ్యులు ఆమోదించారు . ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే , తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. ఈ నిధులతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించినట్లు ఆమె తెలిపారు. దీంతోపాటు తాగునీటి సమస్యకు నిధులు కేటాయించగా చాలావరకు పనులు జరిగాయని చెప్పారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నందిగామకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాశ్వతం మంచినటీ పథకానికి 86 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఈ పనులు ప్రారంభించకపోవడం వలన పథకం రద్దుయిందని తెలిపారు. తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే 89 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపగా వెంటనే ఆమోదించారని తెలిపారు. 2028 కల్లా శాశ్వత మంచినీటి పథకాన్ని పూర్తి చేసి కృష్ణానది నీటిని నందిగామలో ప్రతి ఇంటికి సరఫరా చేస్తామని చెప్పారు. చేసిన అభివృద్ధ పనులపై ఆయా వార్డుల్లో ఫ్లెక్సీలు ద్వారా డిస్ప్లే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 91పిర్యాదులు

**విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం 91 ఫిర్యాదులను స్వీకరించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి ఈ వేదికను నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 91 ఫిర్యాదులను అందుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడటంతో పాటు దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత సిఐలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు,ఆస్థి వివాదాలకు సంబంధించినవి-50,నగదు లావాదేవీలకు సంబంధించి-4,భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించినవి-7,మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-9,వివిధ మోసాలకు సంబంధించి-4,కొట్లాటలకు



సంబంధించి-8,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలకు సంఘటనలకు సంబంధించి-9,మొత్తం 91 ఫిర్యాదులను అందుకున్నారు. కార్యక్రమంలో ఏబిటిఎస్ ఉదయరాణి ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించడంలో సహకారాన్ని అందించారు.

## ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని దోచేసిన మాజీమంత్రి రజిని

### -విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు

**చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త:** నమ్మి గెలిపించన నియోజకవర్గ ప్రజలకు చేసిన అన్యాయం, పాపాలై నేడు మాజీమంత్రి రజినికి శాపాలుగా మారాయని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వంతపార్టీవారమని చూడకుండా రజిని మమ్మల్ని నమ్మించి మోసగించిందని, అవినీతిని ప్రశ్నించామన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టి వేదింపులకు గురిచేసిందని ఆ పార్టీ నుండి టిడిపిలోకి వచ్చిన పార్టీ నాయకులు మల్లెల రాజేష్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, జాలాది సుబ్బారావు,మున్నంగి వెంకటరత్నారెడ్డి, బేరింగ్ మౌలాలి, చెవిటిగంటి శివపార్వతి, గడిపూడి ధశరధరామయ్య, వెంగళరాయుడు, టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, పిల్లి కోటి, వలేటి హిమవంతరావు తదితరులు ఈ సమావేశంలో రజినిపై ధ్వజమెత్తారు. పదవులు, కాంట్రాక్టులు ఆశ చూపి ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకొని మమ్మల్ని మోసగించిందని, డబ్బులు అడిగితే తప్పుడు కేసులతో భయపెట్టించిందని వారు వివరించారు. గుంటూరు ప్రజలతో ఛీ కొట్టించుకున్న రజిని చిలకలూరిపేట వచ్చి చిలకపలుకులు పలికితే ఆమె చేసిన తప్పులు ఎక్కడకి పోతాయని వారు అన్నారు. మీడియా సమావేశంలో తమకు మాజీమంత్రి రజిని చేసిన అన్యాయం, మోసం గురించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ తాను వైసిపిలో ఉన్నప్పుడు మాజీమంత్రి రజిని తన దగ్గర 3సార్లుగా రూ6.50 కోట్లు తీసుకున్నారన్నారు. ఆ డబ్బు రాబట్టుకోవడానికి ఎంతో ప్రయత్నం చేశానని అన్నారు. చివరకు విధిలేక పోలీస్‌కేసు పెట్టి న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించానని తెలిపారు. విడదల రజిని నా వద్ద డబ్బులు తీసుకున్నది నిజం. ఎవరు అడిగినా నేను ఆమెకు డబ్బిచ్చిన విషయం ఆధారాలతో సహ రుజువు చేస్తాను. తీసుకోలేదని ఆమె రుజువు చేయగలరా, ఆమెనుంచి డబ్బులు రాబట్టుకోవడానికి ఎంతదూరమైనా వెళతాను. ఆమె కేవలం రాజకీయ లబ్దికోసం, తన ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రెస్‌మీట్లు పెట్టి యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై అనవసర ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. వాటివల్ల ఆమె సాధించేది ఏమీలేదని, చివరకు ఆమె జైలుకు వెళ్లడం ఖాయమని రాజేష్‌నాయుడు తేల్చి చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీమంత్రి రజిని ఆమె పిఎలు పదవి ఆశచూపి నా వద్దనుంచి రూ7కోట్లు కాజేశారని ఆరోపించారు. డబ్బులు అడిగానని రజిని అనుచరుడు నాపై దాడిచేశారని ఈ సందర్భంగా వివరించారు. నన్ను మోసగించిన రజిని, ఆమె పిఎలపై, నాపై దాడికి యత్నించిన ఆమె అనుచరులపై



కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట బైపాస్ నిర్మాణ జాప్యానికి, ప్రజల ప్రాణాలు పోవడానికి రజిని అవినీతే కారణమని గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు తెలిపారు. కోడిగుడ్లు సరఫరా కాంట్రాక్ట్ ఇప్పిస్తానని చెప్పి రజిని పిఎ శ్రీకాంత్‌రెడ్డి రూ 25 లక్షలు తీసుకొని తనను మోసగించారని ఇటీవల వైసిపినుండి టిడిపిలోకి చేరిన మున్నంగి రత్నారెడ్డి ఆరోపించారు. మాజీమంత్రి రజిని ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఒక కులమని చెప్పి మంత్రి అయ్యాక మరొక కులమని చెప్పి అన్నికులాల వారిని మోసం చేసిందని కౌన్సిలర్ బేరింగ్ మౌలిలి అన్నారు. బిసి మహిళ అనటం తప్ప ఆమె బీసిలకు చెసింది ఏమీలేదని ఆమెను నమ్మితే ఏవరైనా నాశనం కావలసిందేనని అన్నారు. టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి మాట్లాడుతూ బిసి మహిళనని చెప్పుకునే మాజీమంత్రి రజిని ఎస్‌టి మహిళనైన ధనలక్ష్మీపై దుష్ప్రచారం చేయటమే కాకుండా ఆమెను సస్పెండ్ చేయించి అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి వారి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిందన్నారు. డాక్టర్ భవానిపై తప్పుడు కేసులు పెట్టించి సస్పెండ్ చేయించింది రజిని కాదా అని ఆమె ప్రశ్నించారు.

## తూర్పులో రూ.1. 79 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### అన్ని ప్రాంతాల్లో ప్రగతి సాధనే లక్ష్యంగా పనుల నిర్వహణ : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు,మార్చి24,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వికాసం వైపుగా పయనిస్తోందని, ప్రతి ప్రాంతంలో సమాన ప్రగతి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని గుంటూరు తూర్పు



ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారద కాలనీల 2వ లైన్ నుంచి 20వ లైన్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.1.79 కోట్లతో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో శారదా కాలనీలో ఎటువైపు చూసిన గుంతల, కదలని మురుగు కాలవలు, చెత్తాచెదారం కనిపించేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నివేదికలు సిద్ధం చేశామని తెలిపారు.ఈ మేరకు శారద కాలనీలోని 2వ లైను నుంచి 20వ లైను వరకు శారదా కాలనీ రూపురేఖలు మార్చబోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు వంతెనల నిర్మాణం, బొంగరాల బీడు ప్రాంత అభివృద్ధి వంటి పనులు పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజాప్రయోజకరమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని, అన్ని ప్రాంతాల్లో ప్రగతి వెల్లివిరిసేలా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ భారతి, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, బాజీ, ఆనంద్, కిషోర్, గౌస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం బోల్తాపడి 11 మందికి తీవ్ర గాయాలు

**సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ లయోలా కళాశాల సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నాగార్జునసాగర్‌కు వెళ్ళి మొక్కు తీర్చుకొని వస్తుం డగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులు గుంటూరు సమీపం లోని నల్లపాడు గ్రామానికి చెందినవారుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయ పడిన వారిని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎక్కువ మొత్తంలో పన్ను బకాయిలున్న వారిపై చర్యలు: కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 24,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఎక్కువ మొత్తంలో పన్ను బకాయిలున్న అసిస్మెంట్‌లపై మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా సత్యన్నారాయణపురం, గవర్నర్‌పేట, సీతన్నపేట ప్రాంతాల్లో ఎక్కువ కాలంగా బారీ మొత్తంలో పన్ను బకాయి లున్న షాపులకు రెవిన్యూ సిబ్బంది తాళాలు వేశారు. పన్ను బకాయిలు మొత్తం తిరిగి చెల్లించిన తర్వాతే వారి సేవలను వారు కొనసాగించవచ్చని పేర్కొన్నారు. నగరంలోని ప్రజలందరూ ఈ నెల 31 లోగా నగరపాలక సంస్థ వారికి చెల్లించాల్సిన వివిధ రకాలైన ఆస్థి,ఖాళీ స్థలాల, డ్రైనేజి,మంచినీటి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలన్నారు.



## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే కార్పొరేషన్ ప్రధాన లక్ష్యం

### -కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 24,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను వేగంగా,సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమీషనర్



ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు పలు సూచనలిచ్చారు. పౌరుల అవసరాలు,నగరాభివృద్ధి ప్రణాళికలు,మౌలిక సదుపాయాల మెరుగుదల తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామని,ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 ఫిర్యాదులను అందుకున్నామన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి,డిప్యూటీ కమీషనర్ రెవిన్యూ సృజన,ఇన్‌ఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి,బయాలజిస్ట్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగట్ల స్వామిదాస్ రాజీనామ

**తిరువూరు, మార్చి 24, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా గత్తం కస్తూరిబాయిని ప్రకటించడంతో



మున్సిపల్ చైర్మన్ పదవికి వైసిపి అదిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ తన రాజీనామా లేఖను అందచేశారు.

## క్లైం సెటిల్‌మెంట్లో అగ్రగామిగా ఎస్యూడి లైఫ్

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** తమ క్లైమ్ సెటిల్మెంట్‌లో పెరుగుదల సాధించినట్లు స్టార్ యూనియన్ డైఈచీ లైఫ్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ అభయ్ తివారి తెలిపారు. సమర్థత, కస్టమర్ కేంద్రీకృతతపై దృష్టి పెట్టి విప్లవాత్మకంగా 2023-24 లో 98.29శాతం వ్యక్తిగత క్లైంలను, 95.53శాతం గ్రూప్ క్లైంలను, 99.09శాతం పిఎం జీవితజ్యోతి బీమా యోజన క్లైంలు సెటిల్ చేశామన్నారు.

## ఉగాది, గుడిపడ్వా, ఈద్ పండుగలకు శాంసంగ్ ఆఫర్లు

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** ఉగాది, గుడిపడ్వా, ఈద్ పండుగలకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. ఏఐ ఆధార రిఫ్రిజిరేటర్లు, వాషింగ్‌మెషిన్లు, ఎయిర్ కండీషనర్లు, మైక్రోవేవ్ల పై అందించే అద్భుత డీల్స్‌తో మీ ఇండిని స్మార్ట్ తో మరింత కనెక్ట్ చేసేలా ఈనెల 31 వరకు ఉపకరణాలందిస్తామన్నారు.

## గోద్రేజ్ జెర్సీ 3బై3 లీఫ్‌ఫ్రాగ్ వ్యూహం

**విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త :** 2026 ఆర్థిక సంవత్సరం కోసం గోద్రేజ్ జెర్సీ 3బై3 లీఫ్‌ఫ్రాగ్ వ్యూహం అనుసరిస్తున్నట్లు సంస్థ సిఇఓ భూపేంద్ర సూరి తెలిపారు. ఈ ముందస్తు ఆలోచానాత్మక చొరవ కంపెనీ ఉత్పత్తి శ్రేణిని విస్తరణ, విస్తృతంగా మార్కెటింగ్, నిరంతర ఆవిష్కరణలుంటాయనాన్నరు. బాదం మిల్క్, పనీర్, పెరుగు ప్రధాన ఉత్పత్తులపై దృష్టిసారిస్తూ పాల ఆధార ఫోర్ట్‌ఫోలియోలో ఆదిపత్యస్థాయికి ఎదిగేలా కృషి జరుగుతుందన్నారు.


**HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**FCA. No. 226 OF 2024**
BETWEEN:
**Smt. Suggala Lalitha** ...Appellant
AND
**Sri. Kishore Kumar** ...Respondent

The appellant herein has approached the Hon'ble High Court for the State of Telangana by filing FCA No. 226 OF 2024 challenging order dt: 03-05-2024 in FCOP No.908 OF 2019 passed by the Hon'ble Family Court Judge, R.R District at: L.B Nagar. The Hon'ble High Court vide order dt 11-03-2025 has directed the appellant to issue Paper Publication and posted the matter on **01-04-2025 at 10:30 A.M** to show cause why the petition should not be ordered, failing which the said petition will be heard and determined Ex-Parte.

//By order of the Honorable Court//

**Sd/- G. Durga Charan**
**Advocate**
#F.No. 202,
Sri Venkata Ramana Appt,
Adj. CMR Jewellery,
Somajiguda,
Hyderabad - 500082, T.S

# వివాహిత మృతి

**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన వివాహిత వడ్డేపల్లి భార్గవి(25)మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి భాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం 2018వ సంవత్సరం బోయపాలెం గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తితో వివాహం అయిందని, వీరికి ఇరువురు మగ సంతానం ఉన్నారని, మృతురాలు కూలిపనులు, భర్త ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారని, అయితే మృతురాలు గత కొంత కాలంగా కడుపు నోప్పితో



భాధపడుతుందని, విషయాన్ని అమె తల్లి అయిన దుర్గకు తెలిపిన తదుపరి వారి స్వగ్రామం తీసుకోని వెళ్లి అక్కడ అర్‌ఎంపీ వైద్యుని ద్వారా చికిత్స చేయిస్తుదని, అయితే కడుపు నోప్పి తగ్గకపోవటంతో పలు మార్లు విషయాన్ని తల్లికి ఫోన్ ద్వారా తెలుపుతూ దీనిని తట్టుకోలేకపోతున్నాను నేను చనిపోవాలని ఉందని తెలిపిందన్నారు. చివరికి అదివారం సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని అత్మహత్యకు పూనుకోవటం జరిగిందన్నారు. సంబంధిత విషయాలన్ని మృతురాలి అడబడుచు భర్త అయిన బాలాజీ మృతురాలి తల్లి దుర్గకు పోన్‌చేసి విషయం తెలపటంతో వెంటనే బంధువులతో కలసి బోయపాలెం గ్రామం విచ్చేసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు ఉందన్నారు. మృతురాలి తల్లి ఎరపని దుర్గ ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేయటం జరిగిందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాతీయ రహదారి బైపాస్ తిమ్మాపురం క్రాసింగ్ వద్ద ప్రమాదంలో అటో డ్రైవర్ బత్తుల వెంగయ్య(23) మృతి చెందిన సంఘటన అదివారం రాత్రి చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ వివరిస్తూ గుంటూరు వైపు నుండి ఒంగోలు వైపు వెళుతున్న సమయంలో ముందు వెళుతున్న స్కార్పియో వాహనం వెళుతున్న సమయంలో వెనుక నుండి వెళుతున్న టాటా ఏసీ



వాహనం వెనుక నుండి ఢీకొనటం జరిగిందని, అయితే వెనుక వాహనం ఢీకున్న విషయాన్ని తెల్సుకొని స్కార్పియో వాహనం సైడ్ తీసి అపుకొని పరిశీలిస్తున్న తరుణంలో అటోను రోడ్డుపైనే నిలిపి వెంటనే స్కార్పియో వాహనం దారుల వద్దకు వెళ్లిన అటో డ్రైవర్ బత్తుల వెంగయ్య మీరు వాహన స్పీడ్ తగ్గించటం వల్ల వెనుక వాహనం ఢీకున్నదని, వాగ్వాదానికి వెళ్ళి వాగ్వాదం చేస్తూ ఇంతలోనే తన స్వగ్రామం కనిగిరి సమీపంలోని కూచిపూడిపల్లి గ్రామంలోని తన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వటం జరిగిందని, అయితే వాగ్వాదం మధ్యలో హడావిడిగా రోడ్డుపైన ఉంచిన తనవాహనం వద్దకు పరుగున వెళుతున్న సమయంలో వెనుకనుండి వచ్చిన గుర్తుతెలియని కారు ఢీకొనటం వల్ల సంఘటనా స్దలంలోనే మృతి చెందటం జరిగిందన్నారు. సమాచారం తెల్సుకొని వెంటనే సంఘటనా స్దలంకు చేరుకొని వివరాలను సేకరించటం జరిగిందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు. సంబంధిత మృతుడు వెంగయ్య భౌతిక కాయానికి పోస్టుమార్టంకు చిలకలూరిపేట వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించటం జరిగిందన్నారు. పూర్తిస్దాయిలో విచారణ నిర్వహించుతున్నామని తెలిపారు.

# పేకాట స్థావరంపై దాడి

### -పోలీసుల అదుపులో 11మంది జూదరులు

**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుర్లపాడు గ్రామ సమీపంలోని పొలాలలో కోతముక్క అడుతున్న స్దావరంపై సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించటం జరిగిందని ఎస్సై బాలకృష్ణ తెలిపారు. ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలసి దాడులు నిర్వహించగా ఇందులో 11మందిని అదుపులోకి తీసుకో వటం జరిగిందని, వారి వద్ద నుండి 28200రూపాయలు స్వాదీనం



పర్చుకోవటం జరిగిందన్నారు. వీరిపై కేసు నమోదుచేయటం జరుగుతుందన్నారు.

# వివాహిత దారుణహత్య

**తాడేపల్లి, మార్చి 24,ప్రభాతవార్త :** గత రాత్రి కొలనుకొండ వద్ద నిర్మానుష్య ప్రాంతంలో వివాహిత దారుణ హత్యకు గురైంది. మృతురాలు పామర్రుకు చెందిన సజ్జా లక్ష్మీ తిరుపతమ్మగా గుర్తింపు. మృతురాలికి ఇద్దరు పిల్లలు, భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ భారమై క్యాటరింగ్ పనులకు వెళ్తున్న మహిళ, ఆదివారం ఉదయం విజయవాడలో క్యాటరింగ్ పనికి వెళ్తున్నా అని చెప్పి



ఇంటినుండి వచ్చిన లక్ష్మీ తిరుపతమ్మ, రాత్రి 8గంటల సమయంలో కొలనుకొండ ముళ్ళపొదల్లో అగంతకుల చేతిలో దారుణహత్యకు గురైన లక్ష్మీ తిరుపతమ్మ. విషయం తెలియడంతో కన్నీరు మున్నీరువుతున్న మహిళ కుటుంబ సభ్యులు, తాడేపల్లి పోలీసుల అదుపులో అనుమానితులు.

# భార్యని చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు

**బాపట్ల, మార్చి24, ప్రభాతవార్త:** మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6 న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600/ నగదు జరిమానా విధిస్తూ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామం మరియు మండలంలోని మహాలక్ష్మీ కాలనీ లో నివాసం ఉండే కత్తి శ్రీను (32 సం) కు తన భార్య అయిన కత్తి దుర్గ (30సం) తో మనస్పర్ధలు ఉన్నాయి. అందువలన ఆమె తన భర్తతో విభేదించి తన పుట్టింటిలో తన తల్లి తండ్రులు మల్లవరపు అంజయ్య, రాఘవమ్మలతో కలిసి తన బిడ్డలతో నివసిస్తుంది. ఈ మనస్పర్ధలు మనసులో పెట్టుకొని 2024 జూన్ 6 న ఉదయం 11.00 గంటల సమయంలో కత్తి శ్రీను చెట్లు నరికే కత్తితో ఆమె ఉన్న



ఇంటిలోకి ప్రవేశించాడు. ఆమెతో గొడవ పెట్టుకొని మేడమీద, భుజాల మీద కత్తితో దాడి చేశాడు. ఆమె తీవ్ర రక్త గాయాలతో అక్కడే చనిపోయినది. ఈ ఘటన పై మృతురాలు దుర్గ తల్లి మల్లవరపు రాఘవమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్ నందు కేసు నెంబర్ 101/2024 యు,ఎస్ 452, 498ఎ, 302 ఐపిఎస్ గా అప్పటి చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎమ్. శ్రీనివాస రావు కేసు నమోదు చేశారు. నేరం జరిగిన 9 నెలలోనే అతి తక్కువ కాలంలో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని, సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు, ప్రస్తుత ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్స్ నాగేశ్వర రావు లను, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

# కుడి కాలువలో యువకుడి మృతదేహం లభ్యం

**మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త:** మాచర్ల మండలం జమ్మలమడక సమీపంలోని బొంబాయి కంపెనీ నాగార్జునసాగర్ కుడి కాలువలో ఆదివారం యువకుడు గల్లంతైన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే రెంటచింతల మండలం పాలువాయి గ్రామానికి చెందిన తురక కోటేశ్వరరావు తాగునీటి కోసం కుడి కాలువ వద్దకు వెళ్లి కాలు జారడంతో నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. గల్లంతైన కోటేశ్వరరావు



కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం మంచికల్లు సమీపంలోని బుగ్గవాగు వద్ద మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం

**సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :** పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో మొదటి రోజు శిక్షణ జరిగింది. ధ్యానం చేయడంలో మెళకువలను తెలియజేశారు. ప్రతి రోజూ 15 నిమిషాలు ధ్యానం చేస్తే అద్భుతంగా ఉంటుందని శిక్షకులు తటవర్తి రాజ్యలక్ష్మి తెలియజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# విధుల్లో నిరక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు : నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి24, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరధిలో పారిశుధ్య మెరుగు కోసం ప్రత్యేక దృష్టి సారించామని, అధికారులు,



కార్యదర్శులు పనితీరు మార్చుకొని ఎక్కడా ఫిర్యాదులు లేని విధంగా కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ యాదవుల బజార్, ఆనందపేట, అలీ నగర్, సూర్య నగర్, కబాడీ గూడెం, ఎల్‌ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్య విభాగం కీలకమని, విభాగ పటిష్టత కోసం ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే కార్మికుల రేషనైజేషన్, అవసరమైన సామాగ్రి, వాహనాలు కేటాయించామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు, కార్యదర్శులు నిరక్ష్యంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చింద న్నారు. విధుల్లో నిరక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆనందపేట రోడ్ లోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ వద్ద చెత్త కుప్పలు ఉండడం గమనించి, సంబందిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త కుప్పలను వెంటనే తొలగించి, చెత్త వేయకూడదని బోర్డ్ ఏర్పాటు చేయాలని, చుట్టు పక్కల ప్రాంతాల్లో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. సదరు ప్రాంతంలో బిటి రోడ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. అలీ నగర్ స్థానికుల ఫిర్యాదు మేరకు డ్రైన్ల పరిశీలించి సచివాలయ కార్యదర్శుల పర్యవేక్షణ లోపంపై అసహనం వ్యక్తం చేశారు. కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం డ్రైన్లు శుభ్రం చేస్తే సమస్యలు ఉండవన్నారు. కార్మికులు, కార్యదర్శులు నిర్దేశిత సమయంలో విధుల్లో ఉండాలన్నారు. యాదవ బజార్ లోని మున్సిపల్ శ్రీ కృష్ణ కళ్యాణ మండపాన్ని పరిశీలించి, గత 3 ఏళ్ల ఆదాయ వివరాల రిపోర్ట్ ఇవ్వాలని డిసిని, మండపం అవుట్ సైడ్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలని డిఈఈని, పారిశుధ్య పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్‌ని ఆదేశించారు. అనంతరం అలీ నగర్ లోని ఆంజనేయ ప్రసాద్ నివాసంలో కిచెన్ గార్డెన్ ని పరిశీలించి, ప్రతి ఒక్కరూ తమ ఇంటికి అవసరమైన కూరగాయలు, ఆకుకూరలను ఇంటిలోనే పండించుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రసాద్ ఇంటి ఆవరణ మొక్కలతో నిండి ఎంతో ఆహ్లాదంగా ఉందన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు ఆబీద్ బాష, మీరావలి, డిఈఈ నాగ భూషణం, ఎస్ఎస్ రాంబాబు, టిపిఎస్ లక్ష్మణ స్వామి, ఏఈ రవి కిరణ్, పి.వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసమే పి-4 : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఉగాదినాడు ప్రారంభించబోయే పి4 విధానంతో పేదల జీవితాలు ఆర్దికంగా బాగుపడతాయని, అట్టడుగు




వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే దేశంలో ఏక్కడా లేని నూతన విదానాన్ని రాష్ట్రంలో ప్రారంభించబోతున్నారని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని 36,37 వార్డులలో అధికారులు, కౌన్సిలర్లతో కలసి పి4 విధివాధానాలకు సంబందించిన వార్డు సభలలో ముఖ్యఅతిథిగా ప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పి4 లబ్దిదారుల కుటుంబాల ఎంపికను ఆయన స్వయంగా పరిశీలించారు. పూర్‌టు రిచ్ విధానం అంటే పేదలను ధనికులను చేయటమేనని, దానికోసం ఆర్దికంగా స్దితిమంతులైన వారు పేదవర్గాలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తమవంతు సహాయసహకారాలు అందించాలని ప్రత్తిపాటి కోరారు. ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డులలోని పేద కుటుంబాల పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. అదే వార్డులో ఉండే ధనికులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక భాద్యత ఉన్నవారికి తెలియచేసి వారి సహాయసహకారాలు పేద కుటుంబాలకు అందేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బేస్‌బాల్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన ఎంఏఎం పిజీ కళాశాల విద్యార్థులు

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** బేస్‌బాల్ జాతీయస్థాయి యూనివర్శిటీ పోటీలకు ఎంఏఎం పిజీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఇంటర్ కళాశాల టోర్నమెంట్ ఆర్‌విఆర్ జెసి



కళాశాలలో ఈ నెల 21,22 తేదీలలో జరిగిందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. ఆ పోటీలలో తమ విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. పిజి విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. సంజయ్, సాగర్ అనే తమ విద్యార్థులు పంజాబ్‌లో జరిగే యూనివర్శిటీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, నవీన్, సితార పాల్గొన్నారు.

## ఒయాసిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెజె ఆసుపత్రినందు



సోమవారం ఉచిత రక్తహీనత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వారందిరికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఈ మద్యకాలంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటుపడి, మంచి పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంలేదని అన్నారు. ఈ కారణంగావారు రక్తహీనతకు గురవుతున్నా రని, రక్తహీనత ఉంటే శరీరంలో మార్పులు ఎలా ఉంటాయో, రక్తహీనత లక్షణాలు, బాధలు గురించి, ఏ ఆహారంలో ఐరన్ ఉంటుంది అనే విషయాలను ఆమె వివరించారు. ఈ శిబిరంలో ఒయాసిస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, షేక్ అదిర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఇసిలో సినీనటుల సందడి

**నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సినీనటులు సోమవారం సందడి చేశారు. లవ్ యువర్ ఫాదర్ పేరుతో



చేసిన సినిమా ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం సభ్యులు విద్యార్థులను కలిశారు. హీరో హీరోయిన్స్ శ్రీహర్ష, కషిక కపూర్, ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీన సినిమా విడుదల అవుతుందని హీరో శ్రీహర్ష తెలిపారు. తండ్రి కొడుకుల మధ్య ఉండే అనుబంధంపై ఈ సినిమా రూపొందించామన్నారు. ప్రతి ఒక్కరూ సినిమాను చూసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నటులు బంటి, శ్రీకర్ పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ చిత్ర బృందాన్ని అభినందించారు.

## మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** నరసరావుపేట డి స్ట్రిబ్యూటర్స్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్ళ వెంకట కోటిరెడ్డి, చేగు వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి



చేస్తామన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చేయూతనిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ళ వెంకట కోటిరెడ్డి, చేగు వెంకటేశ్వరరావులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడ్లబల ప్రదర్శన పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ

**తెనాలి, మార్చి 24 (ప్రభాతవార్త) :** స్థానిక మార్కెట్ యార్డులో జరగబోయే ఎడ్లబల ప్రదర్శన ఏర్పాట్లను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం



పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు పేరున మార్కెట్ యార్డులో ఈనెల 29నుంచి ఏప్రియల్ 4వరకు ఎడ్లబల ప్రదర్శన జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2011నుంచి దిగ్విజయంగా ఎడ్లబల ప్రదర్శన, పాల ప్రదర్శన మాజీ మంత్రి కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవ్వటం ప్రజలు సంతోషంగా ఉన్న పరిస్థితుల్లో ఎడ్లబల ప్రదర్శన పండుగ వాతావరణంలో జరుగుతాయని, వ్యవసాయం, సాంకేతిక పనిముట్లు, హార్టికల్చర్ షాపులు, మెడిసిన్ మొక్కలు, పశు ప్రదర్శన, ఎగ్జిబిషన్ జరుగుతుందని, ఈ ఎడ్లబల ప్రదర్శనకి అధిక సంఖ్యలో రాష్ట్రం నలుమూల నుండి ఈ ప్రదర్శనలో ఎడ్ల పాల్గొనటం జరుగుతుందని రైతులకు ఈ బల ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా ఎడ్లబల ప్రదర్శన పెద్ద పండుగ వాతావరణంలో కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు అవ్వాలని, ఎడ్లబల ప్రదర్శనకి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రముఖులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. మాజీ మంత్రి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి

**వినుకొండ, మార్చి24, ప్రభాతవార్త:** దేశం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ప్రాణాలు కోల్పోయిన భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శనీయులని సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ త్యాగాలను గుర్తు చేసుకుంటూ స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నందు వర్ధంతి సభ సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మారుతీ వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు తదితర నాయకులు మాట్లాడారు. దేశం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు చేసిన త్యాగాలు మరువలేనివని నేటి యువత వాటిని స్ఫూర్తిగా



తీసుకొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు జట్టుకు ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి ఎంపిక

**వినుకొండ, మార్చి24, ప్రభాతవార్త:** స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి బోధనం శ్రీను ఆచార్య నాగార్జున యూనివర్శిటి బేస్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు ఒక పత్రికా ప్రకటన ద్వారా సోమవారం తెలియజేశారు. ఈ నెల 20,21 తేదిల్లో చోడవరం ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కాలేజి నందు జరిగిన అంతర్ కళాశాలల బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలేజి అధ్యాపకబృందం విద్యార్థి శ్రీను అభినందించి క్రీడల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు.



# క్షయ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వినుకొండ, మార్చి24, ప్రభాతవార్త:** ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల ఆవరణ నందు మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పిపి యూనిట్ ఎంటిసి డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రజలు క్షయ వ్యాది పట్ల అప్రమత్తంగా వ్యవహించాలన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లక్షణాలు ఉన్నవారు కళ్ళె పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో



ఎన్ఎస్‌పి యుపిహెచ్‌సి ఆశాలు, ఏఎన్ఎంలు, డాక్టర్స్ హనుమాన్‌నగర్ యుపిహెచ్‌సి సిబ్బంది, వినుకొండ సిహెచ్‌సి డాక్టర్స్, ఏఎన్ఎంలు, వినుకొండ సిహెచ్‌సి సూపరింటెండెంట్, అబ్దుల్ రజాక్, సౌమ్య సుధా, స్రవంతి, ఎస్కె సుభాని ఎన్. రాజేవ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దారుల ఇకెవైసీ గడువు 31తో ముగియనున్నది : తహశీల్దార్

**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని రేషన్ కార్డు లబ్దిదారులు తమ కార్డు పరిధిలో ఉన్న సభ్యులకు సంబంధించి ఇకెవైసీ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు అయిన వారు



కాకుండా ఇంకా మిగిలిన వారి వివరాలు తెల్సుకొని తప్పనిసరిగా ఈ నెల 31వ తేది లోపు నమోదు చేయించుకోవాలని, అలా నమోదు కాని వారికి తదుపరి మాసంలో రేషన్ అందదని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వివరిస్తూ మండల పరిధిలోని మొత్తం 49157మంది రేషన్ కార్డులలోని సభ్యులు ఉన్నారని, ఇందులో ఇప్పటి వరకు 43853మందికి ఇకెవైసీ నమోదు అయ్యిందని, మిగిలిన 5344మంది ఉన్నారని, ఇందులో సుమారు 800మంది వరకు నమోదు చేయటం జరిగిందని, మిగిలిన వారి వివరాలు స్దానిక విఅర్‌వోలు, సంబంధిత రేషన్ డీలర్ల వద్ద పేర్లు ఉన్నాయని, అధార్ అఫ్‌డేట్ అయి ఉంటే స్దానిక డీలర్ వద్ద ఇకెవైసీ చేయించుకోవచ్చునని, లేని వారు వెంటనే ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేస్తున్న అధార్ సెంటరులో అధార్ అఫ్‌డేట్ చేయించుకొని తదుపరి ఇకెవైసీ చేయించుకోవాలని, ఇందుకు సంబంధించి గ్రామాలలో వివిధ రకాలుగా ప్రచారం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే తదుపరి రేషన్ అందదని, అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టే వివిధ పథకాలకు అర్హత కోల్పోతారని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతాదేవి పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామిక వేత్తలకు అవార్డులు అందజేత

**గుంటూరు విద్య, మార్చి 24, ప్రభాతవార్త :** బిఎన్ఐ గుంటూరు ఆధ్వర్యంలో వరుసగా రెండవ సంవత్సరం (2025) ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు నుండి వివిధ రంగాలకు చెందిన 60మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను, వ్యాపారవేత్తలను అభినందించి అవార్డులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా బెంగళూరు నుంచి అన్నె కుమార్, చాందిని చందన, బిఎన్ఐ గుంటూరు ఈడి శేఖర్‌బాబు హాజరయ్యారు. కార్యక్రమాన్ని బిఎన్ఐ ప్రతినిధులు డాక్టర్ అనూష, పొట్రు వీరయ్య చౌదరి, క్రాంతి లు పర్యవేక్షించారు. కార్యక్రమానికి సురక్ష కన్సల్టెన్సీ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించారు.

# కవులకు అధ్యయనం అత్యవసరం

**గుంటూరు కల్చరల్, మార్చి 24, ప్రభాతవార్త :** సాహిత్య రంగంలో రాణించాలనుకునే కవులు, రచయితలు తప్పనిసరిగా అధ్యాయనం చేయాలని, అప్పుడే వారిలో సాహిత్యం పట్ల సరైన అవగాహన ఏర్పడుతుందని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు అన్నారు. వేమన కవితామయం, తపస్వీ మనోహరం సంయుక్తంగా నిర్వహించిన కవితా సంపుటాల పురస్కారాల ప్రధానసభ శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయంలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారంశెట్టి హాజరై మాట్లాడుతూ భాష, భావం బలంగా చెప్పే అవకాశం దొరుకుతుందని పరిశీలనాదృష్టితో చదవి అవగాహన చేసుకొని నిర్దిష్టమైన భావాలతో తమ గళాన్ని బలంగా



వినిపించినప్పుడే సాహిత్యరంగంలో నిలదొక్కుకోగలరన్నారు. వేమన కవితామయం, తపస్వీ మనోహరం సంయుక్తంగా నిర్వహించిన కవితా సంపుటాల పురస్కారాల ప్రధానసభకు నన్ను ఆహ్వానించినందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అతిధి చేతుల మీదుగా కుమార్ రాజును ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారంను అందించారు. పద్మావతి రాంభక్త (మెతుకు వెలుగులు), యాములపల్లి నరసిరెడ్డి (శిలావృక్షం), వైరాగ్యం ప్రభాకర్ (ఆకాశమంత), బగాది వెంకటరావు(బగాది బాసలు), వైతాళీయ కుచేలోపాఖ్యానం(మంత్రవాది వీరవెంకట సత్యనారాయణ, కదలి కవితా ప్రసూనాలు (కదలి ప్రకాశరావు)లకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమానికి ఈ వేమన అధ్యక్షత వహించారు. సభలో సురంగి మోహనరావు, జంధ్యాల శరత్‌బాబు, ఈ వేమన, బుర్రి కుమార్ రాజు, బలివాడ తేజస్విని లు ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి అనేకమంది కవులు, రచయితలు హాజరయ్యారు.

# దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగుల పాత్ర గణనీయం

**గుంటూరు విద్య, మార్చి 24, ప్రభాతవార్త :** దేశంలోని ప్రధాన ఐదు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకటైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శతాబ్దం పైగా లక్షలాది మంది ఉద్యోగుల సహకారంతో దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిందని ఆ బ్యాంక్ జోనల్ హెడ్ సయ్యద్ జవహర్ పేర్కొన్నారు. స్థానిక తాలూకా కార్యాలయంలోని పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ అసోసియేషన్ ఆవిర్భావం సభ తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిధి జోనల్ హెడ్ జవహర్ మాట్లాడుతూ ఏ సంస్థ అయినా ఉద్యోగుల సహాయ సహకారాలు లేనిదే అత్యున్నత స్థాయిలో రాణించలేదన్నారు. సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 35నుంచి 40సంవత్సరాల పాటు శ్రమించిన బ్యాంకు ఉద్యోగుల సమస్యల పట్ల యాజమాన్యం ,ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం బాదాకరమన్నారు. ఉద్యోగుల సంక్షేమ నిధి మూడున్నర లక్షల కోట్ల రూపాయలకు పైగా ఉండగా తమకు రావలసిన పెన్షన్లలో కూడా కోత పెట్టడం సహించరాని అంశమన్నారు. 8లక్షలమంది కి పైగా ఉన్న బ్యాంక్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం తీసుకోవడానికి బ్యాంకు యాజమాన్యాలు నిరాకరించడం లక్షలాది మంది ఉద్యోగులను అవమానించడమేనని ఆక్షేపించారు. బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘాలను గుర్తించడం యాజమాన్యాల బాధ్యతగా భావించాలన్నారు. పెన్షన్ అప్డేషన్ చేయడం పెన్షన్ దారులందరికీ డిఏ ఒకే విధంగా అమలుచేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంను కనిష్టస్థాయికి తగ్గించాలని తదితర అన్ని డిమాండ్లపై సంఘాన్ని జాతీయస్థాయిలో బలోపేతం చేసి సోదర సంఘాలతో కలసి పోరాడబోతున్నట్లు వివరించారు. సమావేశంలో విశ్రాంత జనరల్ మేనేజర్, విశ్రాంత డిప్యూటీ జనరల్ మేనేజర్స్ డి.చిరంజీవి, ఈ.పుల్లారావు, ఏవిఎస్ కృష్ణమోహన్, కేజీ శ్రీనివాసరావు, ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజనల్ జాయింట్ సెక్రటరీ వివికే సురేష్, తదితరులు ప్రసంగించారు. విశ్రాంత ఏజిఎం కె శివశంకరరావు సభకు స్వాగతం పలుకగా కార్యక్రమంలో కన్వీనర్ ఎంకెవిప్రసాద్, కొండూరి శ్రీనివాసరావు, రెండు తెలుగు రాష్ట్రాల విశ్రాంత అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో సంపూర్ణ చెత్తసేకరణే లక్ష్యంగా పనిచేయాలి : ఎంపిపి తలతోటి రాణి

**నాదెండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** గ్రామస్దాయిలో సంపూర్ణ చెత్తసేకరణే లక్ష్యంగా పనిచేయాలని నాదెండ్ల యంపిపి తలతోటి రాణి తెలిపారు. సేకరించిన ఘనవ్యర్థాల నిర్వహనలో శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని నాదెండ్ల యంపిడిఓ స్వరూపరాణి



సిబ్బందికి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన నాదెండ్లలో ఘనవ్యర్థాల నిర్వహణపై మండల స్దాయి శిక్షణా కార్యక్రమంలో యంపిడిఓ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి లలితకుమారి, పంచాయితి కార్యదర్శులు, క్లాప్‌మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి చేయనపుడు రాయభారాలు ఎందుకు
## మాజీమంత్రి రజినినీ ప్రశ్నించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త:** తప్పు చేయనపుడు, అవినీతికి పాల్పడనపుడు ఎందుకు ఉలికిపడుతున్నారో, రజిని అవినీతిపై హైకోర్టుకు వెళ్లినవారికి డబ్బులు ఎందుకు వెనకకు



ఇచ్చారో, స్వంతపార్టీవారే ఎందుకు హైకోర్టుకు వెళ్లారనే ఆలోచనకూడా లేకుండా మీడియా ముందుకు వచ్చి ఏదేదో మాట్లాడితే సరిపోతుందా అని మాజీమంత్రి రజినిని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి సోమేపల్లి సాంబయ్య ఆరుసార్లు, తాను ఆరుసార్లు పోటీ చేశామని, ఎవరైనా,ఎప్పుడైనా సరే, స్వంతపార్టీవారు మాపై హైకోర్టును ఆశ్రయించారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అవినీతి మంత్రిగా ముద్రపడిన వ్యక్తిపై రాష్ట్రంలో ఎవరిపై లేనన్ని ఆరోపణలు ఎందుకు వచ్చాయో ఆమె ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి అన్నారు. అవినీతి ఆరోపణలు రాబట్టే స్వంతపార్టీవారే గత ఎన్నికలలో ఆమెను గుంటూరు పంపించారని, ఇక్కడ ప్రజలు మర్చిపోయారని మరలా తిరుగుటపా చేశారని ప్రత్తిపాటి తెలిపారు.

**నిజాయితీపరుడైన యంపిపై పిచ్చిప్రేలావనలు పేలితే సరిపోతుందా :** చేయాల్సిందంతా చేసి ఇప్పుడు మైకులముందుకు వచ్చి యంపి కృష్ణదేవరాయలపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని, పూనకం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్మరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదని, ఆమెచేసిన తప్పులపై ఇంకా స్వంతపార్టీవారే తేల్చుకోవడానికి క్యూలో ఉన్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. వారిని, వారి కుటుంబాన్ని, సిబ్బందిని ఎవరిని వదిలిపెట్టటానికి సిద్దంగా లేరని అన్నారు. గతంలో చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. అధికార గర్వంతో చేసిన అరాచకాలు, దుర్మార్గాలకు ఇంకా సానుభూతి వస్తుందనుకుంటే కుదరదని, మాజీమంత్రిని ఎప్పుడెప్పుడు అరెస్ట్‌చేస్తారా అని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. తప్పు చేయకుంటే అవినీతి లేకుంటే డబ్బులు ఎందుకు తిరిగి ఇస్తున్నారో, రాయభారాలు ఎందుకు చేస్తున్నారని ప్రత్తిపాటి ఆమెను ప్రశ్నించారు. నియోజకవర్గంలో వైసిపి సోషల్‌మీడియా ముసుగులో అసభ్య ప్రచారానికి తెరలేపి, విషప్రచార సంస్కృతి తీసుకువచ్చింది మీరుకాదా? చేసిన దుష్ప్రచారాన్ని ఇప్పటికి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. వారు చేసిన అవినీతిని రూపాయితో సహ కక్కించేవరకు కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని అన్నారు. ఐటిడిపి కో ఆర్డినేటర్ పిల్లి కోటి వ్యవహారంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ఏనాడో చెప్పారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. తప్పు చేయకపోతే, అవినీతికి పాల్పడకపోతే దోచుకున్న డబ్బులు ఎందుకు వెనక్కి ఇచ్చారో తేల్చిచెప్పాలని అన్నారు. క్రషర్ వారితో రాయబారాలు ఎందుకు చేశారో కూడా ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తన వద్దకే మనుషులను పంపారని,స్వయంగా యంపి లావు చెప్పిన సంగతి ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు.చేసిన తప్పులకు ఎంతటివారైనా మూల్యం చెల్లించుకోవలసినదేనని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసినదేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడుజిల్లా ఎస్పీ

**నరసరావుపేట క్రైం, మార్చి 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక సమస్యలకు సంబంధించి 80 ఫిర్యాదులు



అందాయి. రావిపాడు గ్రామానికి చెందిన దిలీప్‌కుమార్‌కు కెమేరా అద్దెకు ఇస్తానని చెప్పి సాగర్‌బాబు అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమై అతని వద్ద నుండి రూ.33 లక్షలను ఆన్‌లైన్‌లో తీసుకొని మోసం చేశారు. కారుమంచి గ్రామానికి చెందిన వీరబ్రహ్మం ఫిర్యాదుదారుని నుండి బంగారం తీసుకొని ఇవ్వడం లేదు. అల్లూరివారి పాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు తన ఫిర్యాదులో తాను క్రెడిట్‌కార్డు పేరుతో మోసపోయినట్లు తెలిపారు. దాచేపల్లి మండలానికి చెందిన అంజలి తాను తీసుకున్న అప్పుకు ఎక్కువ వడ్డీ కట్టమని వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదులపై పోలీసులు తగిన విధంగా స్పందించి పరిష్కారం చేయాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలిచ్చారు.

## నేషనల్ హైవేను రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :** నేషనల్ హైవే ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరేకు వినతిపత్రాన్ని అందజేశారు. రైతుల



సమస్యలను తెలియజేశారు. అమరావతి - అనంతపురం నేషనల్ హైవే ప్రాజెక్ట్‌కు సంబంధించి నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా సేకరించే భూమి ఒక వైపున మాత్రమే తీసుకోవడం వలన సమస్యలు ఉన్నాయన్నారు. బలహీన వర్గాలకు చెందిన నివాస గృహాలు పోతాయన్నారు. మంచినీటి చెరువులు, పురాతన దేవాలయాలు, పంట పొలాలు, అనాథ పిల్లల హాస్టల్, ఎస్సీ, ఎస్టీ, బిసి స్మశానవాటికలు కోల్పోతున్నారని వివరించారు. డివైడర్ లేనందువలన రెండు వైపులా సమానంగా భూమి తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

**పట్టణంలో స్వచ్ఛఆంధ్రాలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ...**

పట్టణంలోని ఎన్జీవో కాలనీలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ఎంతో ఉన్నతమైందని తెలిపారు. 25వ వార్డు పరిధిలో చేసే కార్యక్రమాలకు స్థానికులతో పాటు విద్యార్థులు తమవంతు సహకారం అందించి స్వచ్ఛ ఆంధ్రాను విజయవంతం చేశారన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములుగా ఉండాలన్నారు.

# సబ్సిడీ రుణాలు పంపిణీ

**కర్లపాలెం,మార్చి24,ప్రభాతవార్త:** ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.సోమవారం కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబ ఆదాయం నెలకు రు.10,000 మించే విధంగా ప్రోత్సహించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యాంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50 సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో రు.50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రు.40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను రు.10000 లబ్దిదారిని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది వివరించారు వీరిని రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను



పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యాంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారికావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,ఏపూరి భూపతిరావు, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు రాఘవ వివో ఎల్ శాలిని శ్రీలక్ష్మి మేరికముల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## జెఎన్‌టియు కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా మారుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా మారుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులతో కలిసి జెఎన్‌టియులో జరుగుతున్న పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తరగతి గదులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. హాస్టల్స్, క్రీడా మైదానం పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు కళాశాలకు



శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అన్ని జిల్లాలకు అందుబాటులో ఉన్న కళాశాలను యూనివర్శిటీగా మార్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. మంత్రులు నారా లోకేష్, పవన్‌కళ్యాణ్ త్వరలోనే కళాశాలకు వస్తారని తెలిపారు. మంచి విద్యాబోధన, అత్యుత్తమమైనటువంటి ఉపాధి అవకాశాలను కళాశాల విద్యార్థులు పొందడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## కమ్మర అన్నదానంలో నూతన భవన నిర్మాణానికై సమావేశం

**నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :** కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో కమ్మర అన్నదాన సత్రం నూతన భవనం నిర్మించేందుకు సోమవారం సమావేశం నిర్వహించారు. జేపసి ఛైర్మన్ కంద్రాతి వెంకటసుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భవన నిర్మాణానికి తాత్కాలికంగా కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీలో ఏవైనా మార్పులు ఉంటే చర్చించుకోవడం జరుగుతుందన్నారు. సత్రం కమిటీ అధ్యక్షులు కంద్రాతి సాంబయ్య, ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ కంద్రాతి సుబ్బారావు, కుల పెద్దలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రామస్వామి, చెంచారావు, అంజయ్య, పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనిత జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కాసా రామలక్ష్మినాయుడు మాట్లాడుతూ జాతీయ



అధ్యక్షులు బి.వి.రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. మహిళా హోం మినిస్టర్‌గా అనిత రాష్ట్రంలోని ఆడ బిడ్డలకు అండగా నిలిచిందన్నారు. వారు భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షేక్.జాన్‌బి, ఝాన్సీ పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు

**నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :** విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్ సర్వీసులను నరసరావుపేట డిపో నుండి ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఏపిపిఎస్‌సి వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి పోటీ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు ఉదయం 8 గంటల నుండి 15 నిమిషాలకు రెండు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాల, ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలకు పరీక్షలు రాసే విద్యార్థుల కోసం బస్ సర్వీసులను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ తెలియజేశారు.

## అదనపు ఆర్థిక సహాయాన్ని గృహ నిర్మాణదారులు వినియోగించుకోవాలి

పెదకూరపాడు, మార్చి 24 ప్రభాతవార్త : మండలంలో గృహ నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు ప్రభుత్వం ప్రకటించిన అదనపు ఆర్థిక సహాయాన్ని పొందాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్సీలకు రూ.50 వేలు, బిసిలకు రూ.50 వేలు, ఎస్టీలకు



రూ.75 వేలు, పివిటిసిలకు రూ.లక్ష అదనపు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు విడతలుగా ప్రభుత్వం ప్రకటించిన అదనపు సహాయం లబ్దిదారుని ఎకౌంట్లో ఎఫ్‌టిఓ రూపంలో పడుతుందన్నారు. గృహ నిర్మాణదారుడు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. బిఎల్ లెవల్ నిర్మించుకున్న ఎస్సీ, బిసీలకు రూ.15 వేలు, ఆర ఎల్ లెవెల్ నిర్మించుకున్న వారికి రూ.15 వేలు, ఆర్‌సి లెవెల్‌లో రూ.10 వేలు, కంప్లీట్ చేసుకున్న వారికి మరో రూ.10 వేలు నాలుగు విడతలుగా రూ.50 వేలు ఎస్సీ, బీసీలకు పడుతుందని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్టీలకు రూ.75 వేలు నాలుగు విడత్లో పడుతుందన్నారు. పివిసి లకు రూ.లక్ష నాలుగు విడతల్లో ఎఫ్టీఓ రూపంలో పడతాయని ఈ అవకాశాన్ని మండలంలో గృహాలు నిర్మించుకునే ఎస్సి, ఎస్టీ, బిసి, పివిటిసిలు ఉపయోగించుకోవాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ కోరారు.

## క్షయవ్యాధిపై అవగాహన

**రాజుపాలెం, మార్చి 24 ప్రభాతవార్త :** రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి క్షయవ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ రవితేజ నాయక్ మాట్లాడుతూ గ్రామాలను క్షయరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, క్షయలేని ఊరు - క్షేమమైన ఊరుగా ఉండాలని, క్షయవ్యాధి పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని డాక్టర్ రవితేజ నాయక్ తెలియజేశారు. అనంతరం సిబ్బంది, గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు



ఉషారాణి, స్టాఫ్ నర్సు సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొందిలిపాలెం అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటటౌన్,మార్చి24,ప్రభాతవార్త:** పట్టణంలోని బొందిలిపాలెంలో వేంచేసియున్న శ్రీ మహగణపతి, శ్రీ మహసరస్వతి సహిత చందలూరు శ్రీ మహలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనందు సోమవారం నిర్వహించిన 23వ వార్షిక వసంతోత్సవంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు,



తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వేలూరు గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేటరూరల్,మార్చి24,ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌వలి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆదివారం రాత్రి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాసదీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు స్వయంగా ప్రత్తిపాటి వడ్డించారు. విందు అనంతరం ముస్లిం మతపెద్దలు చేసిన ప్రత్యేక ప్రార్ధనలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రుణ మేళాను విజయవంతంగా నిర్వహించాలి

**పిట్టలవానిపాలెం,మార్చి24,ప్రభాతవార్త:** 2024 -25 సంవత్సరపు బీసీ,ఈబీసీ, కాపు మరియు జనరిక్ ఫార్మసీ రుణ అర్హత మేళాను ఈనెల 26వ తేదీన 10:30 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సత్యనా రాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ బ్యాంక్ అధికారులు సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొని లబ్ధిదారులను ఎంపిక చేయడంలో తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన సమాచారంను అన్ని పంచాయతీ కార్యదర్శులు ద్వారా లేదా మైకు ద్వారా ప్రచారం నిర్వహించి లబ్ధిదారులకు తెలియజేసి 26వ తేదీన పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరుగు క్రెడిట్ క్యాంపు లకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రెడిట్ క్యాంపనకు అందరు పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సంబంధిత దరఖాస్తులు మరియు కేటగిరి వారీగా దాఖలు చేయబడిన దరఖాస్తులు వివరాలు తో హాజరు కావలసిందిగా ఎంపీడీవో ఐ సత్యనారాయణ ఆదేశించారు.

## కార్యకర్తలే అధినేతలు కార్యక్రమానికి త్వరలో శ్రీకారం

**పెదకూరపాడు, మార్చి 24 ప్రభాతవార్త :** కార్యకర్తే అధినేత నినాదంతో తెలుగుదేశంపార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బుధవారం ఉదయం నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీధర్ కోరారు. ఉత్తమ పనితీరును కనబరిచిన కార్యకర్తలకు అభినందనల కార్యక్రమం ఉంటుందని శ్రీధర్ తెలియజేశారు.



## ప్రతి ఒక్కరైతు ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయాలి
### - తెదేపా మండల కన్వీనర్ పలపాటి పెద్దిరాజు

**రాజుపాలెం, మార్చి 24 ప్రభాతవార్త :** గ్రామంలోని ప్రతి రైతు సోదరులందరూ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయాలని రాజుపాలెం తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ పెద్దిరాజు అన్నారు. సోమవారం రాజుపాలెం మండలంలోని బలిజపల్లి గ్రామంలో సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 2025 - 26వ



సంవత్సరంలో ప్రతి ఒక్క రైతు భూమి, విస్తీర్ణం, పంటలు, పాడి పశువుల వివరాలను సిబ్బందికి తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. క్రోసూరు డివిజన్ ఎంప్టీ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో, అనుబంధశాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్ళేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, అదే విధంగా ప్రతి ఒక్క రైతు వారికి భూమిలో మొత్తం విస్తీర్ణంలో (పీఎండిఎస్) భూమిలో సాగు చేయాలన్నారు. మిరప, వరి, పత్తి ప్రధాన పంటలకు ముందుగాను ఒక ఎకరాకు 500 కేజీల ఘన జీవామృతం చల్లి ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రకృతి వ్యవసాయ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రకృతి వ్యవసాయ నినాదాలు పాటిస్తూ, అజోలా ఉండగా - యూరియా దండగా, ప్రకృతి వ్యవసాయం చేద్దాం - భూమి ఆరోగ్యాన్ని కాపాడుదాం, 365 రోజులు భూమిని పచ్చగా ఉంచుదాం అంటూ గ్రామాల్లో పురవీధుల్లో తిరుగుతూ విద్యార్థినీ విద్యార్థులు, రైతులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ మంకాలమ్మ, గ్రామ నాయకులు కొలికొండ సీతారామయ్య, ఇఏఏ తిరుమల, విఓఏ మల్లేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఎంపిటిసి వరలక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జిలు టి.శ్రీనివాస్‌రెడ్డి, కె.జ్యోతి, ఐసిఆర్‌పి కె. సునీత, రాజుపాలెం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కందిమళ్ల కంపెనీ ప్రాంగణంలో స్కేటింగ్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: పండరీపురంలో ఉన్న కందిమళ్ల రాఘవయ్య కంపెనీ ప్రాంగణంనందు ఆదివారం రాత్రి నూతనంగా ఏర్పాటుచేసిన రోలర్ స్కేటింగ్ క్లబ్, ఫిట్‌నెస్ క్లబ్‌ను మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఈ స్కేటింగ్ అనేది మంచి వ్యాయామమని, నేర్చుకోవాలనే కోరిక ఉన్నవారు రూరప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా స్థానికంగా నేర్చుకోవడానికి అవకాశాన్ని ఏర్పాటుచేసిన క్లబ్ నిర్మాహకులు రఘురాం, ఉదయ్, నాగేశ్వరరావు, రజినికాంత్‌లను అభినందించారు.

## మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం

**బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త:** వార్డుల లోని సమస్యలను తెలుసుకుంటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం కోసం మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులోమన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.



ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి వివిధ సమస్యలు తెలియజేశారు.సమస్యలను విన్న ఎమ్మెల్యే తక్షణమే సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను పని చేస్తున్నాని ఏ సమస్య ఉన్న తన వద్ద తీసుకురావలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంజనేయులు, గిరిజా రాణి మరియు వివిద అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

**కర్లపాలెం,మార్చి24,ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం చేయడం చేయడం వల్ల భూమి సారవంతం అవ్వడంతో పాటు వాతావరణంలో కూడా మార్పులు వస్తాయని ప్రకృతి వ్యవసాయం బుద్దాం యూనిట్ ఇంచార్జి ఎం.సత్యనారాయణ అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలను చేపట్టారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ



రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించిన పంటలను తినడం వల్ల మంచి ఆరోగ్యవంతులు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి శంకర్ రెడ్డి, శామియేలు,భారతి,నందిని,భులక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నిజాం ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

**పిట్టలవానిపాలెం,మార్చి24,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.



కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ నిజాం పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తారని అన్నారు. నిజాం మండలంలో చేస్తున్నటువంటి అనేక సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మార్రెడ్డి శ్రీనివాసరావు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, మాజీ బాపట్ల పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీర్ణకోశ వ్యవస్థ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,మార్చి 24,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జీర్ణకోశ వ్యాధులపై జరిగిన అవగాహన సభలో ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి.కే.ప్రసన్నకుమార్,డాక్టర్ విష్ణుప్రసాద్ రావిళ్ళ లుప్రదాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మన శరీరం ఆరోగ్యకరంగా ఉండాలంటే జీర్ణక్రియ బాగా ఉండాలన్నారు. శారీరక శ్రమ లేకపోవడం జీర్ణక్రియకెఉ నెమ్మదిస్తుంది,మద్యం మరియు దూమపానం జీర్ణాశయానికి హానికరంగా ఉంటాయని కొన్ని మందులు వాడటం వల్ల కూడా జీర్ణాశయ దెబ్బతింటుందన్నారు.డాక్టర్ విష్ణుప్రసాద్ మాట్లాడుతూ జీర్ణకోశ సమస్యలపై జీర్ణకోశ ఇన్ఫెక్షన్స్ కూడా జీర్ణవ్యవస్థ పనితీరుపై ప్రభావం చూపుతాయన్నారు.ఆరోగ్య సభానంతరం డాక్టర్ ప్రసన్నకుమార్,డాక్టర్ విష్ణుప్రసాద్ రావిళ్ళలను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. దర్శి కొండా శివరామిరెడ్డి ,శిఖర కిమ్స్ హాస్పటల్ పిఆర్ఓ కుమార్‌లు పాల్గొని ప్రసంగించారు.

